# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.18.09.2018.**

## గ్యాస్ కట్టర్, వెల్డింగ్ వైర్లను దొంగిలించిన కేసులో నిందితుడికి 2 నెలల జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.850/2017 సెక్షన్ 380 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, సింగ్‌నగర్‌కు చెందిన కోనా నాగ దుర్గా మోహన్(19)పై ది.18.09.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితుడుకి 2 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.14.12.2017వ తేది రాత్రి 9.00 గంటలన సమయంలో షేక్ ఆరీఫ్ తనకు పటమట, సనత్ నగర్‌లో ఉన్నటువంటి వెల్డింగ్ షాపుకు తాళాలు వేసి వెళ్ళి తిరిగి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు వచ్చి చూచుకొనగా షాపులో ఉన్నటువంటి గ్యాస్ గేజిలు, గ్యాస్ కట్టర్, వెల్డింగ్ వైర్లను పైనిందితుడు తాళాం విరగకొట్టి దొంగిలించడం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి తన షాపులో దొంగిలించినట్లు షేక్ ఆరీఫ్ పటమట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై ఎ.ఎస్.ఐ శ్రీ ఎన్.ఎస్ రంగనాయకులు గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా గ్యాస్ గేజిలు, గ్యాస్ కట్టర్, వెల్డింగ్ వైర్లను దొంగతనానికి పాల్పడిన నిందితుడు విజయవాడ, సింగ్‌నగర్‌కు చెందిన కోనా నాగ దుర్గా మోహన్(19) గుర్తించి అతన్ని ది.11.07.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడైన విజయవాడ, సింగ్‌నగర్‌కు చెందిన కోనా నాగ దుర్గా మోహన్(19)పై నేరం రుజువు కావడంతో 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గారు ది.18.9.18న ఇతనికి 2 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --